ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 03.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్, బెల్జియం దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి కట్టుబడి ఉన్నాయని ఇరు దేశాలు పునరుద్ఘాటించాయి.

2. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు న్యూఢిల్లీలో రేపటి నుండి 'బ్రిక్స్ చీఫ్ జస్టిస్‌ల ఫోరం' సమావేశాన్ని నిర్వహిస్తుంది.

3. మొదటి ఆర్థిక త్రైమాసికంలో 7.8 శాతం జీడీపీ వృద్ధి సాధించడంలో చిన్న , మధ్యతరహా పరిశ్రమలు కీలక పాత్ర పోషించాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.

4. చైనా మాస్టర్స్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ కిదాంబి శ్రీకాంత్ పురుషుల సింగిల్స్ లో క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించారు.

**REV INDIA-BELGIUM JOINT STATEMENT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బెల్జియం ప్రధానమంత్రి బాట్ దె వేవర్‌తో జరిపిన ద్వైపాక్షిక చర్చల అనంతరం భారత్-బెల్జియం ఉమ్మడి ప్రకటన విడుదల చేసింది. ఇరు దేశాల మధ్య వాణిజ్యం , పెట్టుబడులు, ఆర్థిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి కట్టుబ డి ఉన్నాయని పునరుద్ఘాటించాయి. రాబోయే ఐదేళ్లలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాయి. ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ , సెమీకండక్టర్లు, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్, క్రిటికల్ మినరల్స్ , పునరుత్పాదక ఇంధనం , పోర్టులు, లాజిస్టిక్స్, స్పేస్,

AI,  స్టార్టప్‌ల రంగాలలో భాగస్వామ్యాన్ని విస్తరించాలని నిర్ణయించాయి. భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చలు విజయవంతంగా ముగియడంపై హర్షం వ్యక్తం చేస్తూ , పెట్టుబడుల పరిరక్షణ , భౌగోళిక సూచికల ఒప్పందాలను కూడా త్వరగా పూర్తి చేయాలని పిలుపునిచ్చాయి. పహల్గామ్ ఉగ్రదాడిని ఖండించిన బెల్జియం , ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌కు మద్దతు తెలిపింది. UNSE లో భారత్ శాశ్వత సభ్యత్వానికి బెల్జియం మద్దతును పునరుద్ఘాటించింది. భారత్-బెల్జియం మధ్య ప్రత్యక్ష విమాన సేవలను పరిశీలించడం , వీసా ప్రాసెసింగ్ వేగవంతం చేయడం, భారత విద్యావ్యవస్థలో క్యాంపస్‌లను ఏర్పాటు చేయాల్సిందిగా ప్రముఖ బెల్జియం విశ్వవిద్యాలయాలను ప్రధాని మోదీ ఆహ్వానించారు.

బైట్ ... ప్రధానమంత్రి మోదీ

ఉక్రెయిన్, పశ్చిమాసియా సంక్షోభాలపై చర్చించిన నేతలు , దౌత్యం, చర్చల ద్వారానే శాంతి సాధ్యమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మోదీని బెల్జియం పర్యటనకు రావాల్సిందిగా ఆ దేశ ప్రధాని ఆహ్వానించారు.

**NSD**

**BRICS- CHIEF JUSTICE FORUM**

భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు న్యూఢిల్లీలో రేపటి నుండి 'బ్రిక్స్ చీఫ్ జస్టిస్‌ల ఫోరం' సమావేశాన్ని నిర్వహి స్తుంది. బ్రిక్స్ కూటమి సభ్య దేశాలు , భాగస్వామ్య దేశాలకు చెందిన ప్రధాన న్యాయమూర్తులు , సుప్రీంకోర్టు అధ్యక్షులు , సీనియర్ న్యాయ వాదులు ఈ ఫోరమ్‌లో పాల్గొంటారు. సమన్యాయం, అంతర్జాతీయ వివాదాల పరిష్కారం , సాంకేతికత వినియోగం, సుస్థిరాభివృద్ధి వంటి సమకాలీన అంశాలపై న్యాయవ్యవస్థల మధ్య సమగ్ర చర్చలు, అభిప్రాయాల మార్పిడికి ఈ ఫోరం ఒక వేదికగా నిలుస్తుంది. ప్రారంభ రోజున భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ - రష్యా, చైనా, ఈజిప్ట్, ఇండోనేషియా, యుఏఈ, బెలారస్, కజకిస్థాన్, దక్షిణాఫ్రికా, ఇరాన్, ఉజ్బెకిస్థాన్ దేశాల న్యాయా ధిపతులతో సమావేశమవుతారు.

**NSD**

**RAJNATH - RAKSHA DOCUMENT**

కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ న్యూఢిల్లీలో రక్షణ రంగ దౌత్యానికి సంబంధించిన 'రక్ష' పత్రాన్ని ఆవిష్కరించారు. రాబోయే పదేళ్లలో అంతర్జాతీయ రక్షణ భాగస్వామ్యాల కోసం భారత్ - వ్యూహాత్మక ప్రణాళిక, దృక్పథాన్ని ఈ సమగ్ర పత్రం వివరిస్తుందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. జాతీయ భద్రతా లక్ష్యాలను ప్రపంచ సహకారంతో అనుసంధానిస్తూ , దీర్ఘకాలిక స్థిరత్వం, పరస్పర ఎదుగుదలకు ఈ విధానం దోహదపడుతుందని పేర్కొంది. ద్వైపాక్షిక, బహుపాక్షిక భద్రతా సహకారాన్ని బలోపేతం చేయడం , సంయుక్త సైనిక విన్యాసాలు , శిక్షణా కార్యక్రమాలు, నైపుణ్యాల మార్పిడి ద్వారా మిత్రదేశాల సామర్థ్యాన్ని పెంపొందించడం. 'మేక్ ఇన్ ఇండియా ' కింద స్వదేశీ రక్షణ ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించడం , సముద్ర భద్రతను మరింత పటిష్టం చేయడం, భారత విదేశాంగ విధానంలో డిఫెన్స్ డిప్లొమసీ అత్యంత కీలకమైనది.

**NSD**

**VP-SEYCHELLES**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌తో న్యూఢిల్లీలో సీషెల్స్ నేషనల్ అసెంబ్లీ స్పీకర్ అజారెల్ ఎర్నెస్టా నేతృత్వంలోని పార్లమెంటరీ ప్రతినిధి బృందం సమావేశమైంది. ప్రజాస్వామ్య విలువలతో ముడిపడి ఉన్న భారత్–సీషెల్స్ స్నేహ బంధాన్ని ఈ సందర్భంగా వారు పునరుద్ఘాటించారు. సముద్ర భద్రత, పునరుత్పాదక ఇంధనం, సీఫుడ్ రంగాలు, సామర్థ్య పెంపుదల వంటి అంశాల్లో ఇరు దేశాల అభివృద్ధిని బలోపేతం చేసుకోవడంపై ప్రధానంగా చర్చించారు. పార్లమెంటరీ కార్యకలాపాల డిజిటలైజేషన్ , అనువాద సేవలు , డిజిటల్ ఆర్కైవ్‌ల కోసం భారత్ అభివృద్ధి చేసిన AI సాంకేతిక పరిజ్ఞానాన్ని సీషెల్స్ తో పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు ఉప రాష్ట్రపతి తెలిపారు. రెండు దేశాల పార్లమెంట్ల మధ్య మరింత సన్నిహిత సంబంధాలు , భాగస్వామ్యం కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.

**NSD**

**EVE. GOYAL-FTA**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 7.8 శాతం జీడీపీ వృద్ధి సాధించడంలో చిన్న, మధ్యతరహా పరిశ్రమలు కీలక పాత్ర వహించాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. న్యూఢిల్లీలో నిర్వహించిన FTA Outreach జాతీయ వర్క్ షాప్ లో మాట్లాడుతూ గోయల్... వివిధ దేశాలతో భారత్ కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు ప్రధాన ఎగుమతిదారుగా ఎదగడానికి మార్గాన్ని సుగమం చేస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా దేశ వాణిజ్యాన్ని పెంపొందించేందుకు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వినియోగాన్ని పెంచాలని, దేశవ్యాప్తంగా సమగ్ర కృషి జరగాలని పిలుపునిచ్చారు. కెనడా, మెక్సికో, చిలీ, మెర్కోసూర్, సదరన్ ఆఫ్రికన్ కస్టమ్స్ యూనియన్ , గల్ఫ్ సహకార మండలి, ఇజ్రాయెల్‌లతో రాబోయే కొద్ది సంవత్సరాలలో భారతదేశం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేస్తుందని మంత్రి తెలిపారు.

**NSD**

**VAISHNAW-RAILWAYS**

ముంబై నుండి సింధుదుర్గ్ ఎక్స్‌ప్రెస్ రైలును రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... ముంబై సబర్బన్ రైల్వే సామర్థ్యాన్ని పెంచేందుకు , సిగ్నలింగ్ వ్యవస్థను మెరుగుపరచడానికి, ఆటోమేటిక్ తలుపుల సదుపాయం కలిగిన నూతన తరం సబర్బన్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు రైల్వే శాఖ క్రమబద్ధమైన చర్యలు తీసుకుంటోందని అన్నారు.

**NSD**

**JOSHI-EDU MEET**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఉన్నత విద్యా శాఖ సీనియర్ అధికారులతో కలిసి 'భారత్ ఇన్నోవేట్స్' పథకానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. దేశంలో పరిశోధన, అభివృద్ధి ఆధారిత దీర్ఘకాలిక పరిశోధనాత్మక ఆవిష్కరణల వ్యవస్థను ప్రపంచ వేదికపై చాటిచెప్పడం, భాగస్వామ్యాల కోసం మరిన్ని అవకాశాలను సృష్టించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

**EVE SPO-BADMINTON**

చైనా మాస్టర్స్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ కిదాంబి శ్రీకాంత్ పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్ కు అర్హత సాధించారు. రేపు ఆయన హాంకాంగ్‌కు చెందిన లీ చెయుక్ యుతో తలపడ తారు. ఈ మ్యాచ్ రేపు సాయంత్రం 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. ప్రిక్వార్టర్స్ లో శ్రీకాంత్ కెనడా ఆటగాడు విక్టర్ లాయ్‌పై 21-18, 21-19 తేడాతో విజయం సాధించారు.

అంతకుముందు, పురుషుల డబుల్స్ లో భారత్‌కు చెందిన సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి - చిరాగ్ శెట్టి జోడి రౌండ్ ఆఫ్ 16 లో ఫ్రాన్స్ కు చెందిన క్రిస్టో, తోమా జూనియర్ పొపోవ్ చేతిలో ఓడిపోయి టోర్నీ నుండి నిష్క్రమించింది.

**NSD**

**IMD WEATHER**

తూర్పు మధ్యప్రదేశ్‌లో రేపు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ఆరంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే బీహార్, తూర్పు రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో రేపు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని కూడా ఆ శాఖ తెలిపింది.

**NSD**

**BS EP-I 03/09/26**

## REV INDIA-BELGIUM JOINT STATEMENT

India and Belgium today reaffirmed their commitment to deepening trade, investment and economic cooperation. Prime Minister Narendra Modi and the Prime Minister of Belgium, Bart De Wever welcomed the growing diversification of sectors in bilateral trade in the India-Belgium Joint Statement released after the talks between the two leaders. India and Belgium have set an ambitious goal of doubling bilateral trade over the next five years. The two sides identified significant potential for cooperation in pharmaceuticals, life sciences, semiconductors, defence manufacturing, critical minerals, renewable energy, ports, logistics, space and advanced technologies. With Belgium as the 24th biggest economy in the world, and India's ambition to become a 10 trillion dollar economy in the coming years, both leaders acknowledged abundant opportunities for mutually beneficial partnerships.

Both leaders also welcomed the successful conclusion of negotiations on the India-EU Free Trade Agreement and called for its timely implementation. They also called for early completion of negotiations on the India-EU Investment Protection Agreement and the Geographical Indications Agreement.

On defence and security, Belgium conveyed solidarity with India in the fight against terrorism and condemned the terror attack in Pahalgam. Both sides agreed to strengthen cooperation against terrorism and explore the establishment of a Joint Working Group on Counter-Terrorism.

The two countries also signed a Letter of Intent to strengthen defence cooperation through regular exchanges, training, research and defence-industrial partnerships. A Memorandum of Understanding was also signed between the Central Bureau of Investigation and the Federal Police of Belgium to combat transnational organised crime and cybercrime.

Prime Minister Modi and visiting Prime Minister Wever welcomed the launch of the India-Belgium Strategic Dialogue. They also stressed the need for reform of the United Nations Security Council. Belgium reaffirmed its support for India's candidature for permanent membership of a reformed and expanded Security Council.

India and Belgium renewed their cooperation in renewable energy, including green hydrogen, solar power, energy storage and offshore wind. The leaders also encouraged greater cooperation in semiconductors, artificial intelligence, startups and emerging technologies.

The two sides agreed to strengthen connectivity and people-to-people ties by expanding visa processing capacity and exploring direct air connectivity between India and Belgium. Prime Minister Modi also invited leading Belgian universities to establish campuses in India. The two leaders exchanged views on international issues, including the situations in Ukraine and West Asia, and reaffirmed their support for dialogue and diplomacy to address conflicts. Belgian Prime Minister Wever invited Prime Minister Modi to visit Belgium at a mutually convenient time. The two leaders reaffirmed their commitment to further deepening the India-Belgium partnership, guided by mutual trust, democracy, the rule of law and a shared vision of peace, prosperity and development.

**<<<>>> SANJIO/PIB/1734**

**BS EP-I 03.09.2026**

**JOSHI-EDU MEET**

Education Minister Pralhad Joshi today discussed key aspects of Bharat Innovates with the senior officials of Department of Higher Education. In a social media post, Mr Joshi said that the initiative is aimed at showcasing country's research and development-driven deep-tech innovation ecosystem on the global stage and creating greater avenues for collaboration. The Minister said that the initiative is in line with Prime Minister Narendra Modi’s vision of positioning Bharat as a global hub for innovation in education ecosystem.

**<><>RISHU/ANUPAM/1535 HRS**

**BHUVNESH DP-I 03.09.2026**

**RAJNATH - RAKSHA DOCUMENT**

Defence Minister Rajnath Singh today released the ‘RAKSHA’ document on Defence Diplomacy in New Delhi. In a statement, the Defence Ministry has said that the comprehensive document outlines India’s strategic roadmap and vision for global defence partnerships over the next ten years. The Ministry said that the document marks a shift towards more proactive strategic engagement, aligning national security objectives with proactive global cooperation, fostering long-term stability and mutual growth. The strategic framework focuses on four key pillars. These include strengthening bilateral and multilateral security cooperation, enhancing capacity building through joint military exercises, training programmes and sharing of best practices with friendly nations, promoting indigenous defence exports under the Make in India initiative, and strengthening maritime security. Defence diplomacy is a key pillar of India’s foreign policy. The ‘RAKSHA’ framework provides an actionable vision for the next decade, ensuring that India remains an anchor of peace, stability, and rule-based order in an evolving global landscape.

**<>< >ANKIT/1352 HRS**

**BS EP-I 03.09.2026**

**VP-SEYCHELLES**

Vice President C. P. Radhakrishnan today met a Parliamentary Delegation from Seychelles led by Speaker of the Seychelles Assembly, Azarel Ernesta in New Delhi and reaffirmed enduring India-Seychelles friendship rooted in shared democratic values. Their discussions focused on

strengthening the India-Seychelles partnership in maritime security, renewable energy, seafood cooperation and capacity building. In a social media post, the Vice President expressed Bharat’s readiness to share its AI expertise with Seychelles for parliamentary functioning, including translation and digital archives. He also welcomed closer parliamentary engagement between the two countries.

**<><>RISHU/ANUPAM/1520**

**BS EP-I 03.09.2026**

**EVE. GOYAL-FTA**

Commerce and Industry Minister Piyush Goyal today lauded the small and medium enterprises industries for playing a pivotal role in achieving 7.8 percent GDP growth in the first quarter of the current fiscal year. While chairing a National Workshop on Leveraging FTAs Outreach Program in New Delhi, Mr Goyal expressed confidence that free trade agreements signed with various countries will pave a steadfast pathway in becoming a major exporter. He called for a holistic nationwide effort to boost utilization of Free Trade Agreements to boost country's trade across the world.

The Minister said that India will conclude free trade agreement with Canada, Mexico, Chile, Mercosur, Southern African Customs Union, Gulf Cooperation Council and Israel in the couple of years. He said this will boost country's access to 75 per cent of the global trade with better bargaining power.

**<><><>ABHINAV/ANUPAM/ 1614 HRS**

**BS EP-1 03.09.2026**

**BRICS- CHIEF JUSTICE FORUM**

The Supreme Court of India will host the BRICS Chief Justices’ Forum in New Delhi from tomorrow. The forum will bring together Chief Justices, Presidents of Supreme Courts and senior judicial leaders from BRICS Member States and Partner Countries. The Forum will provide a platform for dialogue among the participating judiciaries and for exchange of views on contemporary issues relating to justice delivery, international dispute resolution, technology and sustainable development. Chief Justice of India Surya Kant will hold a series of bilateral meetings with heads of judicial delegations on the opening day. He will meet judicial leaders from Russia, China, Egypt, Indonesia, the UAE, Belarus, Kazakhstan, South Africa, Iran

and Uzbekistan. The bilateral meetings will provide an opportunity for direct interaction and exchange of views on matters of mutual judicial interest and will further strengthen engagement among the participating judiciaries.

**<><>AMAN/1627 HRS**

**BS EP-I 03.09.2026**

**VAISHNAW-RAILWAYS**

Railways Minister Ashwini Vaishnaw has said that the Railways is undertaking systematic work to increase capacity, improve signalling and introduce new-generation suburban trains with automatic doors facility. He said, work is underway in Mumbai on railway projects worth 18 thousand crore rupees. He was addressing the flagging off ceremony of Mumbai (CSMT) to Sindhudurg (Sawantwadi Road) Express Train through video conferencing from New Delhi today. The Minister said, eastern and western Dedicated Freight Corridors will significantly strengthen Maharashtra's industrial development by facilitating the movement of goods from Jawaharlal Nehru Port to other parts of the country. He said, around three thousand 200 local train services are currently operated in the city and increasing the number of services by about 10 per cent will improve passenger movement. The Minister said the Railway Board had ordered the Integral Coach Factory Chennai to manufacture 28 AC local trains, with the first train expected to enter production next year. Mr Vaishnaw said, the new generation local trains will bring a major transformation to Mumbai's suburban railway system.

**<><>ANUPAM/1632**

**BS EP-II 03-09-26**

**EVE SPO-BADMINTON**

In badminton, India’s ace shuttler Kidambi Srikanth will face Hong Kong’s Lee Cheuk Yiu tomorrow in the men’s singles quarterfinals at the China Masters Super 750 in Shenzhen. The match is scheduled to begin at 7:30 PM. Srikanth defeated Canadian player Victor Lai by 21-18, 21-19. Earlier, India’s top men’s doubles pair, Satwiksairaj Rankireddy and Chirag Shetty, exited in the Round of 16, losing to France’s Christo and Toma Junior Popov in three games. Teenager Tanvi Sharma also bowed out in the Round of 16 after a three-game loss to Japan’s Tomoka Miyazaki in women’s singles, while Dhruv Kapila and Tanisha Crasto were eliminated in mixed doubles.

**<><><>JPG/NET/1748 HRS**

**BHUVNESH DP-II 03.09.2026**
**IMD WEATHER**

India Meteorological Department (IMD) has issued an orange color warning for heavy to very heavy rainfall over East Madhya Pradesh tomorrow. The Met Department predicted heavy rainfall with thunderstorms and lightning over Bihar, East Rajasthan, Sub Himalayan West Bengal, Sikkim, Uttarakhand and Madhya Pradesh tomorrow. Meanwhile, heavy rainfall is in Delhi, Punjab, Haryana, Chandigarh, Uttar Pradesh, Vidarbha, Maharashtra, Odisha Nagaland, Manipur, Mizoram, and Tripura.

**<><><>BHANU/ 1321 HRS**